


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 11.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 255 ‖ వెల (Price) రూ.6.50

మంగళ వారం, సూర్యోదయం: 6-27, సూర్యాస్తమయం: 6-25. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 8-14 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 2-15 వరకు. వర్జ్యం: పగలు 2-23 నుంచి సాయంత్రం 4-05 వరకు. రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 4-54 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-51 నుంచి ఉదయం 9-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-13 నుంచి రాత్రి 12-01 వరకు. అమృతకాలం: రాత్రి 12-33 నుంచి రాత్రి 2-15 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ₹1,52,000,00,00,000

## పదిహేను నెలల్లో రేవంత్ సర్కారు చేసిన అప్పు అక్షరాలా లక్షా యాభై రెండు వేల కోట్లు!

› 11


# అన్నదాతకు ఎన్ని వెతలో!



నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో ఎండిన తన పొలంలో పశువులను మేపుతున్న రైతు అంజయ్య

- రాష్ట్రంలో సాగు సంక్షోభం.. చక్రబంధంలో రైతాంగం
- ఎండుతున్న పంటలను కాపాడటానికి పడరాని పాట్లు
- 6 బోర్లు, వెయ్యి ఫీట్లు.. నిజామాబాద్ రైతు విఫల గాథ
- రోజుకు 8 ట్యాంకర్లతో పొలం తడుపుతున్న అన్నదాత
- వేలేరు పెద్ద చెరువు నీరందక బీటలువారిన పొలాలు
- ఎస్సారెస్పీ నీళ్ల కోసం రెండు ఊర్ల రైతుల మధ్య ఘర్షణ
- పసుపు రైతు ఆగ్రహం.. మద్దతు ధర కోసం ఆందోళన
- వడ్ల బోనస్ ఎప్పడిస్తారంటూ గద్వాల కలెక్టరేట్ ముట్టడి
- నాసిరకం విత్తనాలతో నష్టపోయిన భూపాలపల్లి రైతు
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని పాడి రైతుల రాస్తారోకో





సమస్యల చక్రబంధంలో చిక్కుకుని తెలంగాణ రైతు విలవిలలాడుతున్నాడు. చేష్టలుడిగిన సర్కారు కారణంగా పొట్టదశలోనే పంటలు ఎండుతున్నాయి. ఎస్సారెస్పీ వరదకాలువ పక్కన.. సూర్యాపేట చివరి ఆయకట్టు కొసన.. గోదావరి పరీవాహకంలో.. ఎగువ మానేరు దిగువన.. దేవాదుల దరిదాపున.. అన్నిచోట్లా ఒకే వికలదృశ్యం! కండ్లముందే ఎండుతున్న పంటలను కాపాడుకోవడం కోసం ఒక్కొక్కరిది ఒక్కో భగీరథ యత్నం. ఓ రైతు రోజుకు 8 ట్యాంకర్ల నీళ్ల తెచ్చి చేను తడుపుతుంటే.. మరొకరు రెండు నెలల్లో ఆరుబోర్లేసి ఆపసోపాలు పడుతున్నాడు. వరి సాగుదారులకే కాదు.. పాడి రైతు నుంచి పసుపు రైతు వరకు అందరిదీ ఒకే అరిగోస. పసుపు మద్దతు ధర కోసం నిజామాబాద్, మెట్‌పల్లి రైతులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని పాలమూరు పాడిరైతు పోరుబాట పట్టాడు. అన్నదాతకు ఎన్ని వెతలో! ఈ వేదన ఇంకెన్ని రోజులో!

### నీళ్లిచ్చేందుకు శాతగాక

## నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నరు

- ఎండల కారణంగానే పంటలు ఎండుతున్నయ్ అని సీఎం అంటున్నడు
- సూర్యుడేమైనా మా దుష్మనా?
- ఏడెకరాల్లో వరి వేస్తే నాలుగు ఎకరాల్లో పంట ఎందుకెండింది?
- మిగిలిన మూడెకరాలకు ఎండ గొట్టలేదా?
- కేసీఆర్ నీళ్లిస్తే ఆరేండ్లు పంటలు బాగానే పండించుకున్నం.. అప్పుడు ఎండల్లేవా?
- రేవంత్‌రెడ్డి వచ్చినంకనే నీళ్లు ఆగినయ్
- ఓట్లేసినందుకు చిప్పకూడు తినిపిస్తున్నడు
- సూర్యాపేట రైతు జాన్‌రెడ్డి ఆగ్రహం

› 3

## చావనైనా చస్తాం..భూములియ్యం

### గ్రీన్‌ఫీల్డ్ భూబాధిత రైతుల ఆక్రోశం



- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- ప్రజావాణిలో ఫిర్యాదుకు వస్తే అడ్డుకున్న పోలీసులు
- ఆవేదనతో పెట్రోల్ పోసుకున్న రైతు
- భూములను బలవంతంగా లాక్కుంటే ఆత్మహత్యే శరణ్యమంటున్న అన్నదాతలు

› 8

ఇప్పటికే రాలిన మట్టిపూలు 445



## ఇద్దరు రైతుల ఆత్మహత్య

- 30 లక్షల వరకు అప్పులపాలైన యువరైతు
- తీర్చలేక పురుగులమందు తాగి బలవన్మరణం
- మహబూబ్‌నగర్ జిల్లాలో విషాదం
- యాదాద్రిలో పంటలెండి కౌలురైతు ఆత్మహత్య

› 3

## కాంట్రాక్టర్ల జేబుల్లోకి 'రైతు భరోసా'

- రైతుభరోసా కోసం విడుదల చేసిన నిధులు పెండింగ్ బిల్లులకు మళ్లింపు
- పెట్టుబడి సాయం కోసం 3,511 కోట్లు విడుదల చేశామన్న ప్రభుత్వం
- రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు జమ అయ్యింది 1,800 కోట్లు మాత్రమే
- మిగిలిన 1,700 కోట్ల నిధులు కాంట్రాక్టర్ల బకాయిలకు చెల్లింపు?
- 20 శాతం కమీషన్‌తో బిల్లులు చెల్లించినట్టు ఆరోపణల వెల్లువ!
- టీజీఐఐసీ భూముల తనఖా డబ్బుల్లోనూ సగం కాంట్రాక్టర్లకే?

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా కోసం విడుదల చేసిన నిధులను కాంట్రాక్టర్ల బకాయిలు తీర్చేందుకు వినియోగిస్తున్నట్టు తెలిసింది. ఇప్పటివరకు రైతుభరోసా కింద మూడు విడతలుగా రూ.3,511 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, అందులో సగం సొమ్మును రైతులను కాదని బడా కాంట్రాక్టర్లకు ముట్టజెప్పినట్టు సమాచారం. గరిష్ఠంగా 20% కమీషన్ చొప్పున తీసుకొని పెండింగ్ కాంట్రాక్టు బిల్లులు చెల్లించినట్టు తెలిసింది. మూడెకరాల వరకు రైతుభరోసా ఇచ్చినట్టు ప్రభుత్వం చెప్తుండగా, వారిలో 55% మంది రైతులకు మాత్రమే భరోసా నిధులు జమైనట్టు, మరో 45% మంది రైతుల డబ్బు దారిమళ్లినట్టు లీడ్‌బ్యాంకు నివేదికలు చెప్తున్నాయి.

### అప్పు తెచ్చిన సొమ్ము అప్పనంగా..

యాసంగి సీజన్‌లో ఎకరానికి రూ.6వేల చొప్పున 1.49 కోట్ల ఎకరాలకు రైతుభరోసా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సీజన్‌లో రైతుభరోసాకు రూ.9000 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఖజానాలో సొమ్ములు లేకపోవడంతో రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి సర్వే నెంబర్ 25 లో ఉన్న 400 ఎకరాల టీజీఐఐసీ భూములను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బ్యాంకులకు కుదువపెట్టి రూ.10వేల కోట్లు సమీకరించింది. ఈ నిధులతో ఒకేసారి › 2వ పేజీలో

# టీడీఆర్‌లో రేవంత్ భారీ స్కామ్!

- సీఎం వద్ద ఉండే రియల్ ఎస్టేట్ బ్రోకర్ల నిర్వాకం
- హైదరాబాద్‌లో టీడీఆర్ పరిధి భూములను వాళ్లు విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నరు
- త్వరలో ఎఫ్ఎస్ఐ తెస్తామని సీఎం ప్రకటిస్తడు
- భూముల ధరలను పెంచుకొని వేలాది కోట్లు కొల్లగొట్టేందుకు కుట్ర చేస్తున్న ముఖ్యమంత్రి
- దాసోజు శ్రవణ్‌ను గతంలోనే ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తే బీజేపీ కావాలనే అడ్డుకున్నది
- ఫార్ములా-ఈ రేస్‌లో మళ్లీ నోటీసులు ఇస్తరు
- బడ్జెట్ సమావేశాల సందర్భంగా అటెన్షన్ డైవర్షన్ కోసం నాటకాలు మొదలు పెడ్తరు
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు
- అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వస్తారని వెల్లడి

› 10

హైదరాబాద్‌లో విచ్చలవిడిగా నిర్మాణాలు ఉన్నయి.. అందుకే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ) తెస్తున్నామని త్వరలోనే సీఎం రేవంత్ ప్రకటిస్తడు.. ఆ ప్రకటన రాగానే టీడీఆర్ పరిధి భూముల ధరలకు రెక్కలు వస్తయ్. ఇప్పటికే రేవంత్ వద్ద ఉండే రియల్ ఎస్టేట్ బ్రోకర్లు టీడీఆర్ పరిధిలో విచ్చలవిడిగా భూములు కొన్నరు. వేల కోట్లు కొల్లగొట్టేందుకు వాళ్లంతా కలిసి కుట్రకు తెరలేపిండ్రు. నేను చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకుంటే ముఖ్యమంత్రి వెంటనే శ్వేతపత్రం విడుదల చెయ్యాలె.

- కేటీఆర్



## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్లు

- బీఆర్ఎస్ నుంచి దాసోజు, సీపీఐ నుంచి నెల్లికంటి
- కాంగ్రెస్ నుంచి అద్దంకి, విజయశాంతి, శంకర్‌నాయక్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్. చిత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్, తలసాని శ్రీనివాస్, వేముల ప్రశాంత్‌రెడ్డి › 10






### గ్రూప్-1 మెయిన్స్‌లో 500కుపైగా మార్కులు

- ఓ అభ్యర్థికి అత్యధికంగా 570 మార్కులు
- 470-420 మార్కుల మధ్యే అత్యధికులు
- ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ
- ఈ నెల 24 వరకు రీకౌంటింగ్‌కు దరఖాస్తు

› 8

## గురుకులంలో విద్యార్థిని మృతి



- రాత్రి భోజనం చేసి పడుకున్న తర్వాత లేవని చిన్నారి
- బిడ్డ చనిపోయిందని ఏడుస్తున్న తండ్రిని లాక్కెళ్లిన పోలీసులు
- రేవంత్‌కు పిల్లల పాపం తగలక మానదు : కేటీఆర్
- సమగ్ర విచారణ చేపట్టాలి: బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

› 8




తీర్పు అనంతరం మిర్యాలగూడలోని ప్రణయ్ సమాధి వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

## ప్రణయ్ హత్య కేసులో ఒకరికి ఉరి

### ఆరుగురు దోషులకు యావజ్జీవ శిక్ష

- కులోన్మాద హత్య కేసులో ఎస్సీ ఎస్టీ కోర్టు తుది తీర్పు
- సంచలన తీర్పు వెలువరించిన న్యాయమూర్తి రోజారమణి
- 2020లో ప్రధాన సూత్రధారి మారుతీరావు ఆత్మహత్య
- దోషులకు సరైన శిక్ష పడింది: ప్రణయ్ తండ్రి

› 8



## రేషన్ డీలర్లకు కమీషన్ పరేషాన్

- 3 నెలలుగా విడుదల చేయని ప్రభుత్వం
- పెండింగ్‌లో 70 కోట్లకుపైగా బకాయిలు
- చేగుంటలో డీలర్ ప్రభాకర్ ఆత్మహత్య
- ఎన్నికల్లో డీలర్లపై కాంగ్రెస్ హామీల వర్షం
- 5వేల వేతనం, 300 కమీషన్‌కు హామీ
- పాత కమీషన్‌నూ ఇవ్వని సర్కార్

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ): పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్‌డీలర్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో పస్తులుండే పరిస్థితి నెలకొన్నది. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పౌరసరఫరాల › 11వ పేజీలో